ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 18-10-2026 పేజీలు : 16




## జిల్లాలో రోడ్డు భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలు తగ్గించాలి



15 పేజీలో...

## సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం



### ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి వడ్డేపల్లి రాజేశ్వర రావు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) :

ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవ తీసుకున్నారు.

14 పేజీలో...

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి

# క్రీడల్లో రాణించాలి

- రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- ఘనంగా ముగిసిన వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026
- ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన వనపర్తి మండలం
- హాజరైన మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్‌పీటీపీ ఛైర్మన్ శివసేనా రెడ్డి




వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన 'వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026' ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

11 పేజీలో...

## బతుకమ్మ, విజయదశమి

# శుభాకాంక్షలు

### -నందమూరి సుహాసిని యువసేన

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ, నందమూరి సుహాసిని అక్క యువసేన తరపున బతుకమ్మ, విజయదశమి పండుగల శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, మహిళల ఆనందానికి ప్రతీక కాగా, విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నందమూరి సుహాసిని నాయకత్వం వర్ధిల్లాలని పిలుపునిచ్చారు.



# డిండి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు !

## -మా బిడ్డలకు ఫ్లోరైడ్ వద్దు

### - డిండి నీళ్లు కావాలి!

నల్గొండ (విజన్ ఆంధ్ర ప్రత్యేకత కథనం): మునుగోడు...ఒకప్పుడు పచ్చని పొలాలతో,పాడి పంటలతో కళకళలాడిన నేల. కానీ నేడు...ఎటు చూసినా ఎండిన బావులు,బీటలు వారిన చెరువులు,ఫ్లోరైడ్ తో వంకరలు పోయిన కాళ్ళు, విరిగిపోయిన నడుములు. మునుగోడు నేడు తెలంగాణ పటంలో ఫ్లోరైడ్ కు,కరువుకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది. ఈ ఎడారికి పచ్చని పరిష్కారం ఒక్కటే... అదే,

డిండి ఎత్తిపోతల పథకం.

అందుకే నేడు మునుగోడు గడ్డ మీద నుండి ఒకే నినాదం మారుమోగుతోంది-డిండి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు! ఇప్పుడు

ఉద్యమించకుంటే మన డిండి ఎత్తిపోతల పథకం శాశ్వతంగా ఆటకెక్కినట్లే అనే ఆవేదన ప్రతి రైతు కళ్ళలో కనిపిస్తోంది.




12 పేజీలో...

# బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

- ఈ సీజన్ లో వరి వేయొద్దని ప్రభుత్వ విజ్ఞప్తి
- పంటలు పూర్తయ్యే వరకు కరెంటు అందిస్తాం
- హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- ప్రభుత్వ భూమి ఎక్కడ కబ్జా చేసిన ఊరుకునేది లేదు
- గత ప్రభుత్వం 200ఇండ్లు తప్ప ఎక్కడ డబుల్ బెడ్ రూమ్ లు కట్టలేదు
- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 17 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా, భారీకేడ్లు, లైటింగ్ అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు పరిశీలించారు.. సుందరీకరణ పనుల్లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పండగను కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకోవాలన్నారు.ఎల్లమ్మ చెరువు పర్యాటక కేంద్రంగా ,గ్లాస్ బ్రిడ్జి , కప్ప గుట్ట పర్యాటకంగా అభివృద్ధి అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏరిస్తూ చేస్తున్నామన్నారు.క్రీడా పరంగా కబడ్డీ అకాడమీ మంజూరు చేశామని, హుస్నాబాద్కి స్విమ్మింగ్ పూల్ జీవో వస్తుందన్నారు. పట్టణంలో రోడ్లు కొత్తపల్లి ఫోర్ లైన్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. కోహెడలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్



కళాశాల వచ్చింది భవనాలు,250 పడకల ఆసుపత్రి వేగంగా నిర్మిస్తున్నా మన్నారు. చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఎలుకతుర్తిలో ఐఐటీ బ్రాంచ్ వస్తుందని,వంగర లో నవోదయ స్కూల్ రాబోతుందన్నారు.సైదాపూర్‌కి ఇంకో పబ్లిక్ స్కూల్ వస్తుందని, అక్కన్నపేటకి ప్రతిపాదన చేయడం జరిగిందన్నారు.

వైఎస్సార్ హయాంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ ప్రారంభం అయింది..ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయి కాలువలు భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని,కాలువల భూసేకరణ తరువాత కాలువల పనులు ప్రారంభం అవుతాయన్నారు. అక్కన్నపేట,ఎల్కతుర్తి ఎమ్మార్వో కార్యాలయాలు మంజూరు అయ్యాయన్నారు.విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా పంట పూర్తయ్యే వరకు రాత్రి పూట కూడా కరెంట్ ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు.పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని,ఇప్పుడున్న నీళ్లు వచ్చే వేసవి కాలంలో తాగునీటికి ఉపయోగించుకోవాలన్నారు.కరువు తెలంగాణకి పరిమితం కాలేదని ప్రపంచ వ్యాప్తంగా కరువు ఉందన్నారు.ముఖ్యమంత్రి నీళ్ళు ,విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని సూచిస్తున్నారన్నారు.ఈ సీజన్ లో వరి వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు.వాతావరణ పరిస్థితుల్లో ఇబ్బందులు కాకుండా ఉండడానికి ఈ సీజన్ లో వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్తున్న మాదిరి పంటలు వేయాలన్నారు.ఈ సమయంలో రాజకీయాలు వద్దు.. రైతులకు అండగా ఉందామని కోరారు.చలికాలంలో ఇంత వేడిగా ఉంది ఎల్ నినో ప్రభావం తో ఎలా ఎదుర్కోవాలని కేబినెట్ లో చర్చించడం జరిగిందన్నారు.పల్లె పల్లెకు పొన్నం అన్న కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హుస్నాబాద్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అగ్రభాగాన ఉంచుతాం గెలిచిన వారందరూ రాజకీయంగా సహకరించాలని,పది సంవత్సరాల్లో ఎన్ని డబుల్ బెడ్ రూంలు ఇచ్చారని,ఈ ఒక్క సంవత్సరం నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు.గుడిసెలకు మొదట ప్రాధాన్యతగా,నిష్పక్షపాతంగా అర్హత ఉన్న వారందరికీ ఇల్లు ఇస్తున్నామన్నారు.ఒక ములకనూరులో మానవ హక్కులు కేసు వేస్తే తప్ప గత 10 ఏళ్లలో 200 ఇల్లు కట్టలేదన్నారు.ఎల్లమ్మ చెరువుకి పరిమితం కాలేదని,కొత్త చెరువుపల్లె చెరువు అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఎక్కడ భూమి కబ్జా అయినా ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి వైస్ చైర్మన్ పద్మ మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చేయడం లింగమూర్తి ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత రెడ్డి,పట్టణ గ్రామీణ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ వెన్న రాజు కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్ అక్కు శ్రీనివాస్,గంపల శ్రీనివాస్, బిక్యా నాయక్, కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు సర్పంచులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు, నిత్యవసర సరుకుల పంపిణీ..



కుకునూరుపల్లి, అక్టోబర్ 17,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి శనివారం నూతన దుస్తులతో పాటు నిత్యవసర సరుకులను సర్పంచ్ కన్నమైన సంపత్ యాదవ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, వారు అందిస్తున్న సేవలు అభినందణీయమన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాలను కాపాడడంలో పంచాయతీ సిబ్బంది కీలకంగా వ్యవహారిస్తారని పేర్కొన్నారు. పండుగ వేళ సిబ్బందితో సంతోషాలను పంచుకోవడం, వారికి అండగా నిలవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోల రవీందర్, వార్డు సభ్యులు కన్నమైన వెంకటేష్, బైకని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పడతం లోకేష్

- నియామక పత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



బోడుప్పల్, అక్టోబరు 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పడతం లోకేష్ నియమితులయ్యారు.ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పడతం లోకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ అధ్యక్షుడు పొగుల నరసింహారెడ్డి,మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్‌కుమార్,మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ బోడుప్పల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## దేవేందర్‌నగర్‌లో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- సరస్వతి అమ్మవారి మండపం వద్ద కుంకుమార్చన.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

బోడుప్పల్,అక్టోబరు 17 (విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్‌నగర్ కాలనీలో వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా సరస్వతి అమ్మవారి మండపం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. పుష్పాలతో అలంకరించిన అమ్మవారిని దర్శించుకుని లోకకల్యాణం,కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.నవరాత్రి ఉత్సవాలతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అమ్మవారి నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి.ఈ వేడుకలు మహిళల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు కాలనీవాసుల మధ్య ఐక్యతను చాటుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరాటి మల్లేష్,మరాటి మత్స్యగిరి,దయ్యాల అలివేలు, వైష్ణవి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కుక్కల రాజు,కుక్కల స్వామి,బిక్షపతి,సాయి కిరణ్, వినోద్,కిరణ్,రాజు యాదవ్,బాలు, చంద్,మరాటి యశ్వంత్,లక్కీ, నాని,మణి,శశి,సాయి కుమార్, నవీన్,సాయి,చరణ్,ఓంకార్, మహేష్,ఉపేందర్,ప్రణయ్,మరాటి సాయితేజ,భారత్,కుక్కల రాజమ్మ, అలివేలు,పద్మతో పాటు యూత్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు,యువత, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఏడో రోజు అలంకారంలో శ్రీ అన్నపూర్ణాదేవిగా మాతా నిమిషాంబిక దేవి

బోడుప్పల్,అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏడో రోజు బోడుప్పల్‌లోని శ్రీ మాతా నిమిషాంబికా దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. సకల జీవరాశికి ఆహారాన్ని అందిస్తూ జగత్తును పోషించే జగజ్జననిగా అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

పరమేశ్వరునికే భిక్షను ప్రసాదించిన అన్నపూర్ణాదేవి సకల జీవకోటికి అన్నాన్ని అందించే లోకపావనిగా విరాజిల్లుతారు. 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే ఆర్యోక్తికి ప్రతిరూపంగా నిత్యాన్నదానేశ్వరిగా పూజలందుకుంటారు. అమ్మవారిని అన్నపూర్ణాదేవి స్వరూపంలో దర్శించుకోవడం వల్ల ధనధాన్య సమృద్ధి, ఐశ్వర్యం, సుఖశాంతులు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

ప్రతి ఇంటా అన్నపూర్ణత, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఏ జీవీ ఆకలితో అలమటించకూడదని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. ఆకలి లేని సమాజ నిర్మాణం, అందరికీ ఆహారం అందించాలనే సందేశాన్ని అన్నపూర్ణాదేవి అలంకారం చాటిచెప్పింది.బోడుప్పల్‌లోని శ్రీ మాతా నిమిషాంబ దేవి ఆలయంలో జరుగుతున్న ఈ ఉత్సవాలను శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం, హంపీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



# బీజేవైఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా ఎర్రం భార్గవ్ సాయి యాదవ్



మేడ్చల్ జిల్లా/బోడుప్పల్,అక్టోబర్17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడ్చల్ జిల్లా (రూరల్) భారతీయ జనతా యువమోర్చ (బీజేవైఎం) కార్యదర్శిగా మేడిపల్లికి చెందిన ఎర్రం భార్గవ్ సాయి యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు అర్జున్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం భార్గవ్ సాయి యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు గణేష్‌తో పాటు ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో మేడ్చల్ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# నాసిరకంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం

## - గోడకు పగుళ్లు రావడంపై సబ్‌కలెక్టర్ ఆగ్రహం.. బిల్లులు నిలిపివేయాలని ఆదేశం

## - అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. పెండింగ్ ఫైళ్లు వెంటనే పరిష్కరించాలి

నార్నూర్, అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర ): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై సబ్‌కలెక్టర్ ప్రణయ్‌కుమార్ ఐఏఎస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నార్నూర్ మండలంలోని కొత్తపల్లి హెచ్ కొలాంగూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలోనే గోడకు పగుళ్లు రావడాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత హౌసింగ్ డీఈ, జేఈలకు ఫోన్ చేసి, సదరు ఇంటి బిల్లులను నిలిపివేయాలని ఆదేశించారు. కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి క్షేత్రస్థాయిలో పర్యటించాలని హెచ్చరించారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొలాంగూడ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ప్రజలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పెండింగ్ ఫైళ్లు ఉండొద్దు**

అనంతరం సబ్‌కలెక్టర్ నార్నూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వివరాలను



అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా, వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జాడీ రాజలింగం, ఎంపీడీవో పుల్లారావు, ఎంపీవో మహేష్‌కుమార్, సర్పంచ్ చౌహాన్ దిగాంబర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో శాకంబరి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

భీమదేవరపల్లి అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా



భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శాకంబరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా గణపతి పూజ, శైవశుద్ధి పుణ్యాహవచనం, సర్వతోభద్ర మండల ఆవాహన, చతుఃషష్టి ఉపచార పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో భక్తుల పూజలు..

## - ఘనంగా అన్నదాన కార్యక్రమం

తానూర్, అక్టోబర్ 17: విజన్ ఆంధ్ర : తానూర్ మండలం లోని వాడోనా గ్రామంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ స్వామివారి పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తానూర్ మండలం వాడోనా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఆమ్రపాలి ప్రకాష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.. హనుమాన్ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతోఉండాలనిభక్తులుప్రార్థించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆమ్రపాలి ప్రకాష్



ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. భక్తి, సేవాభావం, దైవచింతనతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

# వాయిపేట్ ఘటనపై తుడుందెబ్బ ఆగ్రహం

## - ఇచోడా సీఐను సస్పెండ్ చేయాలి.. ఆదివాసీలపై కేసులు ఎత్తివేయాలి

## - తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావు డిమాండ్

నార్నూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర ): ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం వాయిపేట్ గ్రామంలో జరిగిన ఘటనను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు సంబంధించి ఆదివాసీ జాతిని కించపరిచేలా, ఉద్రిక్తతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇచోడా సీఐను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వాయిపేట్ గ్రామానికి చెందిన సుమారు 20 మందిపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసీల పట్ల అధికారులు వివక్షతో వ్యవహరించడం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం వల్లే ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని దాదిరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల హక్కులను పరిరక్షించాల్సిన అధికారులు వారి మనోభావాలను గౌరవించాలని సూచించారు.




**ఏజెన్సీ చట్టాలను గౌరవించాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలు, ఆదివాసీ సంప్రదాయాలను అధికారులు గౌరవించాలని దాదిరావు పేర్కొన్నారు. గ్రామాల్లో పర్యటించే ముందు గ్రామ పటేల్, గ్రామస్థులతో సంప్రదింపులు జరిపి, స్థానిక ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. 1/70 చట్టం అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో సంబంధిత చట్ట నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామసభల అభిప్రాయాలను గౌరవిస్తూ, స్థానిక ప్రజల భాగస్వామ్యంతోనే పరిపాలనా వ్యవహారాలు సాగించాలని డిమాండ్ చేశారు. గ్రామసభల తీర్మానాలు, సంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

**ప్రతి ఆదివాసీ గ్రామంలో బోర్డులు ఏర్పాటు చేయాలి**

ఆదివాసీ గ్రామాల్లో 'మావ నాటే మావరాజ్' అనే నినాదంతో బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామ పటేల్‌లకు తుడుందెబ్బ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆదివాసీ ప్రాంతాల్లో ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని దాదిరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఆదివాసీ విద్యార్థి సంఘం నార్నూర్ మండల గౌరవ అధ్యక్షుడు పెందోర్ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కొట్నాక శ్రీరామ్, తుడుందెబ్బ మండల నాయకుడు పూసం బాలాజీ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెందోర్ చంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం సర్కిల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

**- మహిళా సంఘాల సభ్యులతో సందడిగా బతుకమ్మ వేడుకలు**

**- సంప్రదాయబద్ధంగా బతుకమ్మకు పూజలు.. ఆటపాటలతో మహిళల ఉత్సాహం**

**- యూసీడీ విభాగం ఆధ్వర్యంలో వేడుకలు.. పాల్గొన్న సర్కిల్ అధికారులు**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గాజులరామారం సర్కిల్‌లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు యూసీడీ (ఖజణ) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు మహిళల సందడి, సంప్రదాయ ఆటపాటలతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి గాజులరామారం సర్కిల్ పరిధిలోని సమాఖ్య అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా బతుకమ్మకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, అనంతరం మహిళలంతా కలిసి బతుకమ్మ ఆటలు ఆడుతూ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతను చాటిచెప్పేలా వేడుకలను ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకటరాములు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు ప్రమీల, విజయలక్ష్మి, ఏసీపీ సుమిత్ర, సర్కిల్ అధికారులు, యూసీడీ ప్రాజెక్టు ఆఫీసర్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీల భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలు సందడిగా ముగిశాయి.



## పద్మా నగర్ ఫేజ్-2లో వైభవంగా జై భవానీ యూత్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాలు

## అమ్మవారి సేవలో యువత భక్తిశ్రద్ధలు.. భక్తులకు అన్నదానం

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): పద్మా నగర్ ఫేజ్--2లోని రోడ్ నంబర్--21లో జై భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా యువజన సంఘం సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సభ్యులంతా సమష్టిగా కృషి చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేస్తూ నిర్వాహకులు సేవాభావాన్ని చాటుకున్నారు. ఉత్సవాల నిర్వహణలో యువజన సంఘం సభ్యులు బాధ్యతలను పంచుకొని, క్రమబద్ధంగా ఏర్పాట్లు చేపట్టడంతో కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో భాగ్యలక్ష్మి, భూలక్ష్మణ్, అనిల్ కుమార్, ఆదిత్య, రాము, సిద్ధు, గిరి, చందు, గణేష్, రెహాన్, సిరి, జాను, గౌతమి, సరిత, తేజ, ఝాన్సీ, సాయి, తేజస్విని, తన్వి తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

# పద్మానగర్ ఫేజ్-2లో అట్టహాసంగా అట్ల బతుకమ్మ వేడుకలు!

**భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): పద్మానగర్ ఫేజ్-2లోని రోడ్ నంబర్ 20, 5లో ఉన్న భాగ్యలక్ష్మి నిలయంలో అట్ల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. మహిళలు ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొని పండుగ శోభను మరింత పెంచారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు సైతం పాల్గొనడంతో భాగ్యలక్ష్మి నిలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భూలక్ష్మణ్, అనిల్ కుమార్, ఆదిత్య, తేజస్విని, తన్వి, రాము, సిద్ధు, గిరి, చందు, గణేష్, రెహాన్, సిరి, జాను, గౌతమి, సరిత, తేజ, ఝాన్సీ, సంజన, మెహెక్, అంబిక, సంయుక్త, తేజు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# రేపు ఆలయంలో అన్నదానం

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర (ఆర్. సి) అక్టోబర్ 17:- నిజామాబాదు జిల్లా బాల్కొండ లో ఉన్న శ్రీ నిమిషంభ దేవి అమ్మ వారి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగ టోకెన్ నేం (82) నిజామాబాదు జిల్లా కేంద్రానికి చెందిన వశిష్ఠ మహాముని గోత్రం బి.దేవేందర్, వసుధ,బి. శ్రీవరుణ్, సాయి కీర్తి,బి. తరుణ్ బి.ప్రాసన్న కుటుంబం వారిచే అన్నదానం ఉంటుందని ఆలయ సేవకులు బి. గంగాధర్ తెలిపారు.

**ఆలయంలో అభివృద్ధి పనులకు చేయూత ఇవ్వండి**

బాల్కొండ(అల్లకొండ)ఆలయంలో (01).శ్రీ నిమిషంబ దేవి కల్యాణ మండపం నిర్మాణా నికి మరియు(02). ఉత్తర దక్షిణ సింహ ద్వారం పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నా యని అమ్మ వారి భక్తులు పంపే కానుకలు " శ్రీ నిమిషంబ దేవి టెంపుల్ డెవలప్మెంట్ సొసైటీ " అకౌంట్ నంబర్ 073710011109628 యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా "బాల్కొండ " నిజామాబాదు బ్రాంచి ఐ. ఆఫ్. ఎస్.సి. నేం.యి. బీ. ఐ.యన్. 0807371.లేదా క్యూ.. ఆర్. కోడ్ ద్వారా పంపి "స్క్రీన్ షాట్" ను తీసి సెల్ నేం.9666759297 కు పంపాలని ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కోరారు.

**కలి కాల ప్రభావం**

బ్రహ్మంగారు కాల జ్ఞానంలో " కలికాల ప్రభావంతో " దొంగ బాబాలతో పాటు దొంగ సాధువులు పుట్టుక వస్తారని, ఆలయాల పేరుతో ఏ మాత్రం చరిత్ర లేని ఆలయాలు తెర మీదకు పుట్టుక వచ్చి " లేనిది ఉన్నట్లు కల్పితాలతో భక్తుల్ని అయోమయానికి గురి చేసే వాళ్లు ఎక్కువ అవుతారని, ఇందులో భాగంగానే ఇటీవల కాలంలో ఏమాత్రం చరిత్ర లేని ఆలయాల్లో అలంకరణ పేరుతో ఆకార్షిస్తూ భక్తులు ఇచ్చే కాను కలతో " ప్రవేట్ బ్యాంకులు"గ మారి పోతున్నాయని అల్లకొండ లో 967 సంవత్సరాలనుండి కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి ఆలయ సేవకులు నర్సింగ్ రావు వివరించారు.ఇందులో భాగంగా " పుట్టిన చంటి పిల్లని సంకలో పెట్టుకొని ఊరంతా తిరిగిందట " పైగా గొర్రె మందలో ఒక గొర్రె పరు గెత్తుకుంటూ వెళ్లి గోతిలో పడగానే గోర్లు ఏది ఆలోచన చేయకుండా గోతిలో పడ్డ గొర్రె గోతిలో ఏముందో అని మిగతా గోర్లు కూడా గోతిలో పడి పోతున్నాయని నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు.

**ఆలయానికి దాతల వెల్లువ**

దసరా నవరాత్రుల్లో భాగంగా అల్లకొండలో వెలసిన శ్రీనిమిషం బదేవి ఆలయానికి ఈ నెల 16 శుక్రవారం రోజున వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల్లో ఆలయ అభివృద్ధి పనుల కోసం మహబూబ్ నగర్ పెబ్బేరు కు చెందిన (అత్తాపూర్ హైదరాబాద్) బుధనోళ్ళ గోత్రానికి చెందిన కొంతశీ నరేందర్ రెడ్డి,సహధర్మ పత్ని రాజ్యలక్ష్మి, కుమారుడు సాయి సాకేత్,కోడలు సింధూర మనుమడు విహాన్ కృష్ణ కుటుంబం



చే రూ, 1116/-,ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన చపలా మహాముని గోత్రానికి చెందిన నాంపల్లి సునీల్ వర్మ,సహా ధర్మ పత్ని ఉమా, కుమార్తె లు నాంపల్లి ప్రజ్ఞ,నవ్య తల్లి ప్రేమల రూ, 1001/-, కడప జిల్లా కు చెందిన భారద్వాజ గోత్రానికి చెందిన చిత్తారి శ్రీనివాస్ వర్మ, సహధర్మ పత్ని బారతి,కౌశల్ రామ్, అనూష, ప్రనుష రామ్ కుటుశీ బం ద్వార రూ, 1000/-బాల్కొండకు చెందిన పుంగ శిలా గోత్రానికి చెందిన మార రాజేంద్ర ప్రసాద్,శోభరాణి, రాహుల్, ఆకాంక్ష, అక్షయ్ రూ, 1116/- అందజేశారు.అలాగే అమ్మ వారి సేవలో ప్రతినిత్యం కస్టపడి కార్పెంటర్ కార్విన్ పని చేస్తూ ప్రతి రోజు ఆదాయంలో కొంత అమ్మ వారి గళ్ళ లో వేస్తూ జమ చేసిన రూపాయల ముల్లెను ప్రతి సంవత్సరశీ ఆలయానికి అందజేస్తున్న నిజామాబాదు లో ఉంటున్న వశిష్ఠ మహాముని గోత్రానికి చెందిన బ్రహ్మ రౌతు వెంకటేశ్వర్ రావు,సహా ధర్మ పత్ని శ్రీ లేఖ,కూతుళ్లు దీప్షిక శ్రీమోక్ష ,మైత్రిక, తల్లి పద్మ " డబ్బు ముల్లె" ను ఆలయానికి అందజేసారు. ఇది ఇలా ఉండగా బాల్కొండలో వెలసిన శ్రీ నిమి షాశీబ దేవి ఆలయంలో ఆలయ అభివృద్ధి పనుల కోసం విరాళాల రూపంలో కేవలం ఒళ్ళు వంచి " స్వశక్తి" తో సంపాదించిన డబ్బులనే తీసు కుంటున్నా మని, అంతేకానీ ప్రజల్ని దోచుకుంన్న డబ్బులతో, బ్లాక్ దందాలు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూన్నవారి నుండి అలాగే "తిమ్మిని బమ్మి - బమ్మిని తిమ్మి " చేసె రాజకీయ నాయకుల నుండి,కానుకలను స్వీకరించడం లేదని కేవలము భక్తి భావనతో ఉన్నవారి నుండే విరాళాలు స్వేకరిస్తున్నామని నర్సింగ్ రావు స్పష్టం చేసారు. అలాగే భక్తులు ఇచ్చే రూపాయికి పక్కా లెక్క తోసహా క్యాష్ బుక్ ఎంట్రీ చేస్తున్నామని నర్సింగ్ రావు ఈ సందర్భంగా వివరించారు.



## భక్తిశ్రద్ధలతో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు!

### - నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలన్ తేజ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ నర్సింహారెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, డీసీసీ సభ్యుడు రావూరి మౌళేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షులు వారాగాని వాసు, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, నాయకులు టేకుల ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలం, లక్ష్మణ్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పట్టణంలోని చికెన్ వ్యర్థాలకు సంబంధించిన 2026-27 టెండర్

### ఈ సంవత్సరంనకు గాను ఆరు లక్షల ఐదు వేలకు దక్కించుకున్న బొమ్మగాని వాసు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 17 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శనివారం రోజున పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మీ ఆధ్వర్యంలో చికెన్ వ్యర్థాలకు సంబంధించిన బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మగాని వాసు తండ్రి పేరు రవీందర్ అను కాంట్రాక్టర్ ఆరు లక్షల 5 వేలకు వేలం పాటలో పాల్గొని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని చికెన్ వ్యర్థాలను సేకరించి తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం కొరకు 2006-2007 సంవత్సరమునకు గాను టెండర్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ పి. సంపత్ రావు,వైస్ చైర్పర్సన్ చిత్తరి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనుష, భూక్య సంపత్,సావుల మంజుల,పూదరి వరప్రసాద్,గాదెపాక రవీందర్, బత్తుల స్వరూప, కోఆప్షన్ సభ్యులు ఎండీ హసన్, ఖాతా గ్లోరీనా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ పరామర్శ

### - తానూర్, బోల్సా గ్రామాల్లో బాధిత కుటుంబాలకు ఓదార్పు

తానూర్, అక్టోబర్ 17: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా: తానూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ తాడేవార్ విఠల్ సోదరుడు, బోల్సా గ్రామానికి చెందిన పోతన్న సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ శనివారం బాధిత కుటుంబాల నివాసాలకు వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, శ్యామ్ రావు పటేల్, తానూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్. పుండలిక్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ డి. రాములు, సీనియర్ నాయకులు శెట్టి పటేల్, గోవింద్ పటేల్, షేక్ బషీర్, సత్తార్, అంబేకర్ విఠల్, ఖాదర్ఖాన్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు పవార్ సాయినాథ్, హిప్పెల్లి సర్పంచ్ శివరాం చంద్రే, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్ - కరువుపై కళాజాత అవగాహన

### ఆరుతడి పంటల సాగుతో రైతులు నష్టాలను అధిగమించాలి

### తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం పిలుపు

కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డీపీఆర్ఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు, కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో సెగ్గం శిరీష కళాబృందం సభ్యులు ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులు, కరువు పరిస్థితులు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాత ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం, సాగులో ముందస్తు జాగ్రత్తలు పాటించడం, వ్యవసాయ నష్టాలను తగ్గించుకోవడం వంటి అంశాలపై కళాకారులు సందేశాన్ని అందించారు.

ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ ప్రణాళికలను రూపొందించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, పంట సాగుకు ముందే వర్షపాతం, నేల స్వభావం, నీటి లభ్యత వంటి అంశాలను పరిశీలించాలని వివరించారు.

ఆరుతడి పంటల సాగుతో కరువు ముప్పును తగ్గించుకోవాలి

కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తమ ప్రాంతానికి అనుకూలమైన ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కళాబృందం సభ్యులు సూచించారు. ముఖ్యంగా పెసలు, నువ్వులు, మినుములు వంటి పంటలను నేల స్వభావం, వర్షపాతం, స్థానిక వ్యవసాయ



పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవడానికి, సాగు ఖర్చులను నియంత్రించడానికి అవకాశం ఉంటుందని వివరించారు.

వరి వంటి అధిక నీటి అవసరం ఉండే పంటలను సాగు చేయాలా వద్దా అనే నిర్ణయాన్ని నీటి లభ్యత, వర్షాల పరిస్థితులు, వ్యవసాయ శాఖ సూచనల ఆధారంగా తీసుకోవాలని తెలిపారు. రైతులు తొందరపడి అధిక పెట్టుబడులు పెట్టకుండా, స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన

ఎండ తీవ్రత పెరిగే పరిస్థితుల్లో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కళాజాత ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా మధ్యాహ్న వేళల్లో అత్యవసరమైతే తప్ప బయట తిరగకూడదని, తగినంత నీరు తాగాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎండ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని వివరించారు. వ్యవసాయ కూలీలు, రైతులు ఎండలో పనిచేసే సమయంలో మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకోవాలని, శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

అదేవిధంగా నీటి వృథాను అరికట్టడం, వర్షపు నీటిని సంరక్షించడం, పశువులకు తగినంత తాగునీరు అందించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం

ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా పాటలు, మాటలు, కళారూపాల ద్వారా వ్యవసాయ సమస్యలను వివరించి, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే కరువు పరిస్థితుల్లో ఎదురయ్యే నష్టాలను కొంతవరకు తగ్గించుకోవచ్చని కళాబృందం సభ్యులు తెలియజేశారు. రైతులకు భరోసా కల్పిస్తూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని, ప్రభుత్వ వ్యవసాయ శాఖ అందించే సూచనలు, సలహాలను పాటించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చేరువగా ఉంటూ, ప్రభుత్వ ప్రజా అవగాహన కార్యక్రమాలను కళాజాతల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కళాబృందం సభ్యులు

ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సెగ్గం శిరీష కళాబృందం సభ్యులు సెగ్గం శిరీష, పులి రాధిక, కాస స్వాతి, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఒనపాకల కుమార్, పాల్గొని కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

ప్రజల ఆరోగ్యం, రైతుల సంక్షేమం, కరువు పరిస్థితులపై ముందస్తు అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కళాజాత కార్యక్రమం ద్వారా కొత్తపల్లి గ్రామ ప్రజలకు ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ జాగ్రత్తలు, ఆరుతడి పంటల సాగు ప్రాధాన్యతపై సందేశాన్ని అందించారు.

## సైబర్ మోసాల నివారణపై ప్రత్యేక దృష్టి



నిర్మల్: అక్టోబర్ 17: విజన్ ఆంధ్ర :జిల్లాలో సైబర్ ఆర్థిక మోసాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత, ఇసుక అక్రమ రవాణా, మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ డా. జి. జానకి షర్మిల సూచించారు. శనివారం నిర్మల్ ఐడీఓసీలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ప్రజలు సెల్ ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి

నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) అక్టోబర్ 17ప్రజలు సెల్ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అవగాహన కార్యక్రమం చేశారు తెలకపల్లి బస్టాండ్ లో శనివారం పోలీస్ కమ్యూనిటీ పేరుతో ప్రయాణికులకు సెల్ఫోన్ వినియోగం, సైబర్ నేరాలు, ఫోక్సో కేసులు తదితర అంశాలు వివరించి అవగాహన చేశారు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 డయల్ కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు కార్య క్రమంలో తెలక పల్లి పోలీసులు బాలకృష్ణ ప్రభాకర్ నాగరాజు శ్రీను నాయక్ పాల్గొన్నారు



## శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం కూకట్‌పల్లి గ్రామంలోని రామాలయం, కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. దుర్గామాత దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, అరవింద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్, కొండల్ రెడ్డి, మల్లి యాదవ్, చైతన్య యాదవ్, అంజిరెడ్డి, పవన్, భార్గవ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

### ప్రజల ఆరోగ్యమే నిజమైన సంపద.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి: బండి రమేష్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపదని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్, సులోచన ఆధ్వర్యంలో 'హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్' (ఆరోగ్యమే ఒక వరం) అనే నినాదంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యతో పాటు బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.




సమాజంలో సేవాభావంతో చేపట్టే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనలను బండి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ 4వ ఫేజ్ కాలనీపై ప్రభుత్వ చిన్నచూపు ఎందుకు?

### - పార్కుల్లో అపరిశుభ్రత.. పాముల బెడద.. అసాంఘిక కార్యకలాపాలతో ప్రజలకు ఇబ్బందులు

### - సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: జనసేన నాయకుడు కొల్లా శంకర్




కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జనసేన నాయకుడు కొల్లా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోని పార్కులు అపరిశుభ్రంగా మారడం, పిచ్చిమొక్కలు పెరగడం, పాముల సంచారం, రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.

నిర్వహణకు నోచుకోని పార్కులు.. పాముల బెడద!

కాలనీలోని పార్కులు సరైన నిర్వహణ లేక మొక్కలు, పిచ్చిమొక్కలు పెరిగి చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా మారాయని కొల్లా శంకర్ తెలిపారు. పారిశుద్ధ్య లోపాలతో పాములు ఇళ్లలోకి వస్తుండటంతో స్థానికులు, ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. రాత్రివేళల్లోనే కాకుండా పగటిపూట కూడా పాములు కనిపిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

రాత్రివేళల్లో పోలీసు గస్తీ పెంచాలి

పార్కులు రాత్రివేళల్లో మద్యం సేవించే వారికి అడ్డాలుగా మారుతున్నాయని, గంజాయి, మద్యం సేవిస్తూ కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు ఉన్నాయని కొల్లా శంకర్ తెలిపారు. దీంతో స్థానికులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, సంబంధిత అధికారులు స్పందించి పార్కులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రాత్రివేళల్లో పోలీసు గస్తీ పెంచాలని కోరారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

కేపీహెచ్‌బీ 4వ ఫేజ్ కాలనీలోని సమస్యలపై ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించాలని కొల్లా శంకర్ డిమాండ్ చేశారు. పార్కుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, పాముల బెడద నివారణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకుని కాలనీవాసులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు ఆళ్ల నరేంద్ర (అడ్వకేట్), వీర మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రూ.66.66 లక్షల నోట్లతో ధనలక్ష్మి అలంకరణ

**- బెల్లంపల్లి వాసవి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు..**

**అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు...**

బెల్లంపల్లి అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బెల్లంపల్లిలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం ధనలక్ష్మి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దుర్గాదేవిని రూ. 66,66,666 విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించారు. ధనలక్ష్మి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి హారతులు సమర్పించిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కరెన్సీ నోట్లతో చేసిన అలంకరణను తిలకించేందుకు భక్తులు ఆసక్తి చూపడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

వైభవంగా చండీయాగం

ధనలక్ష్మి అలంకరణ సందర్భంగా ఆలయంలో చండీయాగాన్ని నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ యాగ కార్యక్రమం కొనసాగింది. పుణ్య దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహం కోసం ప్రార్థించారు.

కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడి పున్నం చంద్రు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు పుల్లూరు వెంకటేష్, బయల సంఘం అధ్యక్షురాలు బాల విజయలక్ష్మి, దుర్గా కమిటీ అధ్యక్షుడు నల్మాస్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**- బతుకమ్మ వేడుకలకు భూమి లేక ఇబ్బందులు**

**- సర్వే నెం.105లో అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి**

జన్నారం, అక్టోబర్ 17 (వి జన్ ఆంధ్ర) : బతుక మ్మ వేడుకలకు స్థలం లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని బతుకమ్మ వేడుకలు నిర్వహించే దుకు సర్వే నెంబర్ 105 భూమిలో అనుమతి ఇ వ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. జన్నారం మండలంలోని ఇందనపల్లి గ్రామంలో బతుకమ్మ ఆడేందుకు స్థలం లేక మహిళలు ఇబ్బందులు ప డుతున్నారని గ్రామ ఉపసర్పంచ్ చుంచు వినయ్, వార్డు సభ్యులు మంత్రి హనుమాండ్లు, ప్రకాష్ లు అన్నారు. శనివారం రోజన మండలకేంద్రంలోని ప్రె స్ క్లబ్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ గ్రామ మహిళలు గ తంలో రోడ్డుపైనే బతుకమ్మ ఆడుకునేవారని ప్రస్తు తం మహిళల సంఖ్య భారీగా పెరగడంతో రోడ్డుపై ఆడితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉ ందని ఆందో ళన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉ ండేందుకు గ్రామంలో ఖాళీగా ఉన్న సర్వే నంబర్ 105 లోని ప్రభుత్వ భూమిలో బతకమ్మ వేడుకల కోసం చదును చేయగా, అధికారులు




అనుమతి లేదంటూ అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిక బతుక మ్మ పండుగ అని అలాంటి పండుగ సమయం లోనైనా అధికారులు స్పందించి ఒక్కరోజు వేడుకల కోసం అనుమతి ఇవ్వాలని వారు కోరారు.

# డుండిగల్ సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు..

**- ఒక్కటైన మహిళా సిబ్బంది!**

**- పూల పండుగలో ఉత్సాహంగా పాల్గొన్న డిప్యూటీ కమిషనర్, మహిళా ఉద్యోగులు**

**- అధికారులతో కలిసి బతుకమ్మ ఆడిన శానిటేషన్ మహిళా కార్మికులు**

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు డుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు పూల సోయగాలు, సంప్రదాయ పాటలు, మహిళల సందడితో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో సర్కిల్ మహిళా ఉద్యోగులు, పొదుపు సంఘాల మహిళలు, ఆర్‌పీలు, శానిటేషన్ మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, చప్పట్లతో కోలాహలంగా ఆడిపాడారు. అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు ఒకే వేదికపై కలిసి వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఐక్యతకు ప్రతీకగా బతుకమ్మ

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమించే పారిశుధ్య మహిళా కార్మికులతో కలిసి బతుకమ్మ పండుగను జరుపుకోవడం



ఆనందంగా ఉందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని, ఇటువంటి వేడుకలు మహిళల్లో ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ వేడుకల్లో వార్డు అధికారులు, సర్కిల్ కార్యాలయ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు, ఆర్‌పీలు, శానిటేషన్ మహిళా కార్మికులు పాల్గొని పండుగ సంబరాలను విజయవంతం చేశారు.

# డీసీసీ కార్యదర్శి శిరీష సత్తూరు జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శి శిరీష సత్తూరు జన్మదిన వేడుకలు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్‌లను శిరీష సత్తూరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

జన్మదినాన్ని పురస్కరించుకుని తులసి వనంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శిరీష సత్తూరు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అనుమతి లేని ప్రమాదకర సెల్లార్‌తో అక్రమ నిర్మాణం



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18: ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో నాల కబ్జా లు, ప్రమాదకర సెల్లర్లు, అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సీఎంసి) ఏర్పడి నూతనంగా ఆల్విన్ కాలనీ సర్కిల్ ఏర్పాటు చేసి అధికారులను నియమించిన అధికారుల అవగాహన లోపంతో సర్కిల్ పరిధిలో కబ్జాలు, అక్రమ నిర్మాణాలు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. డీసీ పర్యవేక్షణలో పనిచేయాల్సిన వివిధ విభాగాల అధికారుల సమన్వయ లోపం, సర్కిల్ పై అవగాహన లేకపోవడమే అందుకు కారణం. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర నగర్ , హైదర్ నగర్, వివేకానంద నగర్, శంషిగూడ, భాగ్యనగర్ కాలనీ డివిజన్ లలో ఎక్కడ చూసిన ప్రమాదకర సెల్లర్లు, అనుమతులకు మించి అదనపు ఫ్లోర్ లతో అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తాయి. ఓ పక్క ఏ పార్టీలకు ఆ పార్టీల ప్రజాప్రతినిధుల కొండంత అండ, మరో పక్క సంబంధిత విభాగం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ నిర్మాణాలు సంఖ్య పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా సర్కిల్ పరిధిలో సరైన పట్టణ ప్రణాళిక విభాగం అధికార సిబ్బంది లేకపోవడం, ఉన్న అధికార సిబ్బంది అందిన కాడికి దండుకుంటు నిర్మాణ దారులకు సహకరించడంతో నాలాల కబ్జాలు, ప్రమాదకర సెల్లర్లు, అదనపు ఫ్లోర్ల అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. నిర్మాణాల అనుమతులను పరిశీలించి ఎంతమేర నిర్మాణం చేపట్టాలో నిర్మాణ దారులకు అవగాహన కల్పించాల్సిన సంబంధిత విభాగం అధికారులు అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తూ వారి జేబులు నింపుకుంటూ సీఎంసి నిధులకు గండి కొడుతున్నారు. ప్రభుత్వ పనితీరు అంతంత మాత్రంగానే ఉండడంతో అధికారుల పనితీరు సైతం అలాగే కొనసాగుతుంది. అధికారుల్లో ప్రభుత్వం పట్ల భయం లేకపోవడం, ప్రభుత్వం అధికారుల పనితీరు గమనించక పోవడంతో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ప్రవర్తించడంతో సర్కిల్లో కబ్జాలు, అక్రమ నిర్మాణాలు పెరిగిపోతూ మౌలిక వనరుల కొరత ఏర్పడింది. చేసిన పనిని మళ్ళీ మళ్ళీ చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు పూనుకొని ప్రమాదకర సెల్లర్లను గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటుగా అక్రమ నిర్మాణాలపై తమ కొరడా విసరాలని సంక్షేమ సంఘం నేతలు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## సీపీఐ ఆదిలాబాద్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం.. పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేయాలి: విలాస్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : భుక్తపూర్ సీపీఐ కార్యాలయంలో ఆదిలాబాద్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కట్ట చంద్రమౌళి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ కామ్రేడ్ ఎస్. విలాస్ ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా కమిటీని రద్దు చేయడం జరిగిందని, పార్టీని తిరిగి పునర్నిర్మించేందుకు శాఖ, మండల కమిటీలను పూర్తి చేసుకొని నూతన జిల్లా కమిటీ ఏర్పాటుకు కార్యకర్తలు అందరూ ఐక్యంగా పాటుపడాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తల రక్షణ కోసం జిల్లాలో జనసేవాదళ్‌ను, కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా నాట్యమండలి తదితర ప్రజా సంఘాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. బాధ్యులు తమకు కేటాయించిన మండలాల్లో పర్యటించి శాఖలను బలోపేతం చేయాలని, డిసెంబర్ 2026 నాటికి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2027 సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, ఓటు చోర్ జ్ఞానేశ్ కూట్‌ను వెంటనే తొలగించాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని అధికార పార్టీ నాయకుల అసమర్థత వల్లే ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిపోయిందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముడుపు ప్రభాకర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిర్రా దేవేందర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెస్రం భాస్కర్, ఏఐకేఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం కేశవ్, చిల్క దేవిదాస్ మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేట్‌లో దుర్గమ్మకు శంభీపూర్ క్రిష్ణ ప్రత్యేక పూజలు

**-దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ 295వ డివిజన్‌లో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా పలు అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, పాల్వనూరి విష్ణు వర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్‌రెడ్డి, ఆకుల బాబు, బైండ్ల గోపాల్, నాయకులు ఏరోళ్ల



జంగా రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కుమ్మరి మల్లేష్, ప్రదీప్‌రెడ్డి, సునీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, భక్తులు హాజరయ్యారు.

## శరన్నవరాత్రుల్లో అమ్మవారికి భరత్ సింహారెడ్డి ప్రత్యేక పూజలు!

**- పలు కాలనీల్లోని అమ్మవారి మండపాల సందర్శన..**

**- ప్రజల సుఖసంతోషాల కోసం పూజలు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పలు ప్రాంతాల్లోని అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడో రోజు శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, డీ నగర్ (చింతల్), ద్వారకా నగర్, అంబేద్కర్ నగర్, రాఘవేంద్ర కాలనీల్లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి వీరభద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## శరన్నవరాత్రుల్లో అమ్మవారికి భరత్ సింహారెడ్డి ప్రత్యేక పూజలు!

**- పలు కాలనీల్లోని అమ్మవారి మండపాల సందర్శన..**

**ప్రజల సుఖసంతోషాల కోసం పూజలు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పలు ప్రాంతాల్లోని అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడో రోజు శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, డీ నగర్ (చింతల్), ద్వారకా నగర్, అంబేద్కర్ నగర్, రాఘవేంద్ర కాలనీల్లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొంతపల్లి వీరభద్ర నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## - డీఎంహెచ్ఓ డాక్టర్ నరేంద్ర రాథోడ్

నస్పూర్(మంచిర్యాల), అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ నరేంద్ర రాథోడ్ ఆదేశించారు. గురువారం ఆయన నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను, మందుల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ క్రింది అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ: 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ అసంక్రమణ వ్యాధుల (బీపీ, షుగర్ తదితర) పరీక్షలు నిర్వహించి, వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలి. బాధిత రోగులకు క్రమం తప్పకుండా మందులు అందజేయాలి.

డిజిటల్ నమోదు, వైద్య శిబిరాలు: ఆసుపత్రికి వచ్చే ప్రతి ఓపీ కేసుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి. 'ఈ-ఔషధి' పోర్టల్‌లో మందుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. వర్షాకాలం, వ్యాధులు ప్రబలే సీజన్లలో స్థానిక కార్పొరేటర్ల సహకారంతో ప్రభావిత



ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలి.

పరిసరాల శుభ్రత, డ్రై డే: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రతి వారం రెండు రోజులపాటు తప్పనిసరిగా 'డ్రై డే' పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ ఆవరణను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతూ సంబంధిత ఫోటోలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి.

మాతాశిశు సంరక్షణ: గర్భిణుల వివరాలను ఎంసీహెచ్ పోర్టల్‌లో సకాలంలో నమోదు చేసి, క్రమం తప్పకుండా టీకాలు ఇప్పించాలి. ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి. గర్భిణులను స్కానింగ్ పరీక్షలకు తరలించేందుకు 'అమ్మ ఒడి' అత్యవసర సమయాల్లో '108' అంబులెన్స్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.

చేతుల పరిశుభ్రతతోనే వ్యాధులకు చెక్: ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, చేతుల అపరిశుభ్రత వల్ల వ్యాధికారక సూక్ష్మజీవులు సులభంగా శరీరంలోకి ప్రవేశించి డయేరియా, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయన్నారు. ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని, గ్రామీణ సభలు, ఆసుపత్రి ఓపీ ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, నర్సింగ్ అధికారి కవిత, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## జిఎం ఆఫీస్ లో బతుకమ్మ సంబరాలు

మందమర్రి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : స్థానిక మందమర్రి జనరల్ మేనేజర్ ఆఫీస్ లో బతుకమ్మ సంబరాలను శనివారం నిర్వహించారు. జిఎం రాధాకృష్ణ,సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరిపారు. ఉన్నత మహిళా అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొని తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ పాటలతో సంబరాలు జరుపుకున్నారు.

## మేధస్సు, శక్తిని దేశాభివృద్ధికి ఉపయోగించాలి

**- విజయదశమి ఉత్సవంలో ఆర్ఎస్ఎస్ సహ ప్రచారక్ మీసరి ప్రకాష్**

కుంటాల, అక్టోబర్ 17: విజన్ ఆంధ్ర : యువత తమ మేధస్సును, శక్తిని దేశాభివృద్ధికి ఉపయోగించాలని ఇందూరు విభాగ్ సహ ప్రచారక్ మీసరి ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం కుంటాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవంలో ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధికి యువత దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగాలని సూచించారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని, దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువతలో శారీరక దారుఢ్యం, దేశభక్తి పెంపొందించడం ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. భారతదేశం విశ్వగురువు స్థానాన్ని తిరిగి పొందేందుకు సంఘ్ కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సకరపు గజేందర్, జిల్లా గోసేవా ప్రముఖ్ కొత్తకాపు నారాయణ, సర్పంచ్ జక్కుల గజేందర్, ఉపసర్పంచ్ వెంకట రమణ, హరి ప్రసాద్, బండారి గజేందర్, తాటి శివ, చరణ్, రాజు, శ్రావణ్ తదితరులు, గ్రామ ప్రజలు, స్వయంసేవకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చొరవతో మెరుగైన వైద్యం..

**పులిపాక ప్రమీలను పరామర్శించిన మాజీ మంత్రి జోగు రామన్న**

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్‌కు చెందిన పులిపాక ప్రమీల ఇటీవల రిమ్స్ ఆసుపత్రిలోని ఎస్ఎన్‌సీయూ పిల్లల వార్డులో జరిగిన ఘటనలో ప్రమాదానికి గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా.. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించి వైద్యులతో సంప్రదింపులు జరిపారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే సంజయ్ నిమ్స్‌ను సందర్శించి వైద్యం అందేలా కృషి చేశారు. ఇన్ఫెక్షన్ నుండి పూర్తిగా కోలుకున్న ప్రమీలను మాజీ మంత్రి జోగు రామన్న ఖానాపూర్‌లోని ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రిమ్స్ ఆసుపత్రిలో పిల్లల సంరక్షణ విషయంలో ఆమె చూపిన చాకచక్యాన్ని అభినందించారు. ఈ



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, చందాల రాజన్న, ఏజాజ్, అయూబ్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌కే7, ఆర్‌కే న్యూటెక్ గనుల్లో ఘనంగా చండీ హోమం

## -అమ్మవారిని దర్శించుకున్న మేయర్ దర్శి మధుకర్

నస్పూర్(మంచిర్యాల),అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌కే7, ఆర్‌కే న్యూటెక్ గనుల ఆవరణలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూర్ణాహుతి, చండీ హోమం కార్యక్రమాల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ పాల్గొన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, ఐఎన్‌టీయూసీ (×బీఖజ) జిల్లా అధ్యక్షులు పుదరి తిరుపతితో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మేయర్ దర్శి మధుకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో గని కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలు, పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.



ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీలు రౌతు సత్యనారాయణ, మేదరి మహేందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పేరం రమేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ల్యాగల శ్రీనివాస్, యూనియన్ నాయకులు అశోక్, మెండె వెంకన్న, బొలిశెట్టి శ్రీకాంత్, ఆలయ కమిటీ ప్రతినిధులు, సింగరేణి గని అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మంగళపల్లిలో అమ్మవారిని దర్శించుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 17,విజన్ ఆంధ్ర : ఆమనగల్ మండలం మంగళపల్లి గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ౹ణాణాఖ-జ.ా.ా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్రవోలు శ్రీనివాస్(కెకె), సర్పంచ్ మౌనిక శివ, ఉప



సర్పంచ్ వరికుప్పల శ్రీనివాస్, గ్రామ వార్డు సభ్యులు వరికుప్పల రాఘవేందర్, వెంకటేశ్వర్లు, రాక్య ప్రభు లింగం, గండికోట జంగయ్య, ఎడ్ల శ్రీశైలం, దుర్గాపురం అయోధ్య, తిప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, ఎర్రవోలు మహేష్, శ్రీకాంత్, శివతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

**- అంబేద్కర్ నగర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**- ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్న: కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర: గణేష్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, దుర్గాదేవి అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు ఐక్యతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

ఘనంగా సత్కారం

అనంతరం వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు కృష్ణ యాదవ్, స్థానిక యూత్ అధ్యక్షుడు నరేష్, అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దిలీప్, ఉమామహేశ్వర్, నగేష్ గౌడ్, జగదీష్, నరసింహ, బాలరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వశక్తి దుర్గాదేవి వద్ద సామూహిక కుంకుమార్చన పూజలు



ముధోల్:17అక్టోబర్:విజన్ ఆంధ్ర : దేవి శరన్న నవరాత్రి ఉత్సవా లను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని మహాలక్ష్మి గ ల్లీలో శ్రీ సర్వశక్తి దుర్గామాత వద్ద సామూహిక కుంకు మార్చన పూజలను నిర్వహించారు. ఈ సం దర్భంగా వేద పండితులు ప్రణీ త్ మహారాజ్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణాల మధ్య కుంకు మార్చన పూజలను నిర్వహించారు. ముందుగా దుర్గాదేవికి మొక్కులను చెల్లించుకొని సుమారు 100 మంది మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన పూజలలో పాల్గొన్నారు. దీంతో అమ్మవారి దయతో గ్రామస్తు లందరూ అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో ఉంటూ పా డిపంటలు సమృద్ధిగా పండాల ని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం మహిళలందరికీ కుంకుమార్చన పూజ విశిష్టత ను తెలియజేశారు. సామూహిక కుంకుమార్చన పూజలు పాల్గొని మహిళలందరికీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సభ్యులు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు

# చౌటకూర్ మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**- శివ్వంపేట, చక్రియాల, వెంకట కృష్ణాపురం,తాడ్దాన్ పల్లి ,వెండికోల్ గ్రామాల్లో సంప్రదాయ బద్ధంగా సంబరాలు.. పూలతో సందడిగా మారిన పల్లెలు**

చౌటకూర్ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర ):- చౌటకూర్ మండల పరిధిలోని శివ్వంపేట, చక్రియాల, వెంకట కృష్ణాపురం ,తాడ్దాన్ పల్లి ,వెండికోల్ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు, యువతులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. మహిళల కోలాహలంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. తరతరాలుగా కొనసాగుతున్న బతుకమ్మ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలు, యువతులు వేడుకల్లో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. పూలతో అలంకరించిన బతుకమ్మలతో గ్రామాలు సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో సర్పంచులు సంధ్యా మల్లికార్జున్ గౌడ్, గణేష్ ముదిరాజ్, అనసూయ రాజశేఖర్, పామెనోళ్ల అంజమ్మ, మల్లారెడ్డి తో పాటు మహిళలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా గణన రెండో దశపై రెండు రోజుల శిక్షణ పూర్తి



మహబూబ్‌నగర్ : జిల్లాలో చేపట్టనున్న జనాభా గణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించేందుకు ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం మొదటి రోజు శుక్రవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి ఖుష్బూ గుప్తా సమక్షంలో ప్రారంభమైంది. హైదరాబాద్ నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోలీకేరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
రెండో రోజు శిక్షణలో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన శిక్షకులు ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనాభా గణన రెండో దశలో చేపట్టాల్సిన పనులు, అనుసరించాల్సిన విధానాలు, సాంకేతిక అంశాలపై వివరించారు. ముఖ్యంగా ప్రాక్టికల్ సెషన్ల ద్వారా జనాభా గణన నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలను క్షుణ్ణంగా వివరించి, అధికారులకు ఆచరణాత్మక శిక్షణ అందించారు. శిక్షణలో పాల్గొన్న అధికారుల సందేహాలను నివృత్తి చేసి, విధుల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెన్సస్ అధికారి బి. నర్సింలు, జిల్లా అదనపు సెన్సస్ అధికారి పి. శ్రీనివాస్, గణాంక శాఖ మాజీ డైరెక్టర్,కన్సల్టెంట్ దయానందం,శిక్షకులు శివరామకృష్ణ, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మంగళపల్లిలో అమ్మవారిని దర్శించుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**- దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు**





తెలంగాణ స్టేట్ బ్యూరో, అక్టోబర్ 17,విజన్ ఆంధ్ర : ఆమనగల్ మండలం మంగళపల్లి గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గాూ౩-జ.ాా.ా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్రవోలు శ్రీనివాస్(కెకె), సర్పంచ్ మౌనిక శివ, ఉప సర్పంచ్ వరికుప్పల శ్రీనివాస్, గ్రామ వార్డు సభ్యులు వరికుప్పల రాఘవేందర్, వెంకటేశ్వర్లు, రాక్య ప్రభు లింగం, గండికోట జంగయ్య, ఎడ్ల శ్రీశైలం, దుర్గాపురం అయోధ్య, తిప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, ఎర్రవోలు మహేష్, శ్రీకాంత్, శివతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నీ నో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత

**- ఫామ్ పాండ్స్ నిర్మాణంతో రైతులకు ప్రయోజనం**
**--జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**




మెదక్, అక్టోబర్ 17:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): ఎల్ నీ నో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంపీడీవో లు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే నీటి గుంతలు, ఫామ్ పాండ్స్, వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు వంటి పనులను చేపట్టడం ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు సహజ వనరుల సంరక్షణకు తోడ్పడలన్నారు. ఎల్ నీ నో ప్రభావం వల్ల తలెత్తే వాతావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కరాటే జడ్జి మురళీధర్‌కు మాజీ కార్పొరేటర్ వెంగళ్ రావు సత్కారం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:కరాటే రంగంలో జడ్జిగా సెమినార్ పురస్కారంతో బాధ్యతలు అందుకున్న ముత్యాల మురళీధర్‌ను మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళ్ రావు ఘనంగా సత్కరించారు. శనివారం మురళీధర్ వెంగళ్ రావును మర్యాదపూర్వకంగా కలవగా, ఈ సందర్భంగా ఆయన శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కరాటే రంగంలో మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# తాటిగూడలో బతుకమ్మ ఘాట్ల ను పరిశీలించిన సర్పంచ్ మడావి వెంకటేష్

బెల్లంపల్లి అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సర్పంచ్ మడావి వెంకటేష్ శనివారం బతుకమ్మలు నిమజ్జనం చేసే వాగులు, నీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బతుకమ్మ ఘాట్ల వద్ద మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామస్తులతో చర్చించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పూడికతీత, గట్ల మరమ్మతు పనులను వేగవంతం చేసి పండుగలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తమ్మినేడి శ్యామ్‌శేఖర్, గ్రామ పటేల్ మేకల చంద్రయ్య, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పి ఆర్ టి యుటి ఎస్ ,లో దండేపల్లి ఉపాధ్యాయులకు చోటు

దండేపల్లి 17/(విజన్ ఆంధ్ర) నల్గొండ లో అక్టోబర్ 15,16,రెండు రోజులు పి ఆర్ టి యు టి ఎస్ సమావేశశీనిర్వహించడగా ఈసమావేశంలో 2026-2028 సంవత్సరాలకు నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక జరిగింది, కాగా
ఈ రాష్ట్ర కార్యవర్గంలో దండేపల్లి మండలం నుండి రాష్ట్ర శాఖలో అసోసియేట్ అద్యక్షులుగా,ఉపాధ్యక్షులుగా,రాష్ట్ర కార్యదర్శులుగా,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్నిక కావడం జరిగిందని పి ఆర్ టి యు టి ఎస్ మంచిర్యాల జిల్లా అద్యక్ష,ప్రధానకార్యదర్శులు కొట్టే శంకర్,బచ్చ మోహన్ రావు గార్లు తెలిపారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా: 1)అప్పాల మనోహర్ దండేపల్లి
రాష్ట్ర ఉపాధ్యక్షులు గా: 1)పాత రమేష్ దండేపల్లి 2)నక్క విజయ చందర్ కొర్విచెల్మ 3) ముత్తె వెంకటమల్లు వెల్గనూర్ రాష్ట్ర కార్యదర్శులు గా: 1)కుడెల్లి సత్యరాయణ దండేపల్లి
2)ఏనుగుల రమేష్ మామిడిపల్లి
3)బండారి శ్రీనివాస్ గుడిరేవు
మహిళా కార్యదర్శి :
1)నంబాల మల్లేశ్వరి మోడల్ స్కూల్ లింగాపూర్
రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీస్ గా:
1) ఆవుల నరసింహులు దండేపల్లి
2)సయీద్ సయ్యదుద్దీన్ రెబ్బనపల్లి
3)పోలంపల్లి శ్రీనివాస్ తాళ్లపేట ఎన్నిక కాబడిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరినీ, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అద్యక్ష,ప్రధానకార్యదర్శులు రావేనవేని రవి, మల్యాల మల్లేష్.
మండల కార్యవర్గ సభ్యులు యాగండ్ల గంగన్న,రామరాజు,మల్లూరి వినోద్ , బుచ్చయ్య ,సురేష్ ,వసంత,జయప్రద,వాణి,శ్రీలత,సాయి దీపిక తదితరులు అభినందించారు.

# అమ్మవారికి బోనాలు సమర్పించిన కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి

## - బోనాల ర్యాలీ పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 6వ వార్డులో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఈ సందర్భంగా 5వ వార్డులోని రామాలయం నుంచి సుభాష్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కొలువైన అమ్మవారి విగ్రహం వరకు బోనాలతో భక్తులు ర్యాలీ నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణల మధ్య ర్యాలీగా ఆలయానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సంవత్సరం ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. వార్డులో ప్రజల ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.





ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి ఎాల్గొని బోనమెత్తుకున్నారు. భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.

అమ్మవారి ఆశీస్సులతో బెల్లంపల్లి పట్టణం సుభిక్షంగా ఉండాలని, ప్రజల కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన 'వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026' ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డి. సునీతా రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీపీ) చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి ఈ వేడుకల్లో విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితోనే ఉజ్వల భవిష్యత్తు : మంత్రి వాకిటి శ్రీహరి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. యువతను క్రీడల వైపు మళ్లించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ చేపట్టిన ఈ వినూత్న ఆలోచన అభినందనీయమన్నారు. విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకే కుంగిపోకుండా క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. యువతకు మానసిక స్థైర్యాన్ని అందించేలా క్రీడా మైదానాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ?వచ్చే దసరా పండుగ నాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ తరహా ట్రోఫీ పోటీలను నిర్వహిస్తామని ప్రకటించారు. మన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించే సత్తా కలిగి ఉన్నారని, నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ స్ఫూర్తితో యువత ఎదగాలని ఆకాంక్షించారు. డిసెంబర్‌లో ఖేలో ఇండియా వేడుకల్లో భాగంగా 22 క్రీడాంశాల్లో పోటీలు మన రాష్ట్రంలోనే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు చదువుతో పాటు క్రీడల్లోనూ తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.

వనపర్తిని 'క్రీడాపర్తి'గా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా కేవలం చదువుల పర్తిగానే కాకుండా 'క్రీడా పర్తి'గానూ గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకాంక్షించారు. క్రీడా మంత్రి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ మన ప్రాంతానికి చెందినవారు కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. జిల్లాలో క్రీడాకారుల సౌకర్యార్థం స్పోర్ట్స్ స్కూల్, హాకీ టర్ఫ్ వంటి సదుపాయాలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఓటమి ఎదురైనా పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.

క్రీడాకారుల జోష్ - ఉత్సాహంగా మ్యాచ్‌లు

ముగింపు వేడుకల సందర్భంగా ముఖ్య అతిథులు ఉత్సాహంగా క్రీడల్లో పాలుపంచుకున్నారు. పెబ్బేరు, వీపనగండ్ల జట్ల మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పెబ్బేరు జట్టు తరపున మైదానంలో ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అలాగే కొత్తకోట - ఆత్మకూరు కబడ్డీ ఫైనల్స్, వనపర్తి - ఘనపూర్ టగ్ ఆఫ్ వార్ మ్యాచ్‌లను అతిథులు తిలకించి, క్రీడాకారులను అభినందించారు.

వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026 విజేతల వివరాలు

వాలీబాల్: 1. వనపర్తి, 2. ఘనపూర్, 3. కొత్తకోట, 4. పెద్దమందడి
క్రికెట్: 1. వనపర్తి, 2. పెద్దమందడి, 3. పానగల్, 4. ఆత్మకూరు
ఫుట్‌బాల్: 1. పెబ్బేరు, 2. వీపనగండ్ల, 3. అమరచింత, 4. ఆత్మకూరు
కబడ్డీ: 1. ఆత్మకూరు, 2. కొత్తకోట, 3. వీపనగండ్ల, 4. శ్రీరంగాపూర్
చెస్: 1. జగదీష్ (వనపర్తి), 2. రవి (చిన్నంబావి), 3. జితేందర్ (గోపాల్‌పేట), 4. కార్తీక్ (ఘనపూర్)
క్యారమ్స్: 1. పెబ్బేరు, 2. వనపర్తి, 3. పెద్దమందడి, 4. ఏదుల
టగ్ ఆఫ్ వార్: 1. ఘనపూర్, 2. వనపర్తి, 3. వీపనగండ్ల, 4. చిన్నంబావి

ఓవరాల్ ఛాంపియన్: ఈ టోర్నమెంట్‌లో సమగ్ర ప్రతిభ కనబరిచి వనపర్తి మండలం ఛాంపియన్‌గా నిలిచింది. ముగింపు వేడుకల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. (గ్రూప్ క్రీడల్లో ప్రథమ స్థానానికి రూ. 20 వేలు, వ్యక్తిగత క్రీడలకు రూ. 5 వేలు చొప్పున బహుమతులు ప్రదానం చేశారు).

- బతుకమ్మ సంబరాలు

పోటీలతో పాటు తెలంగాణ సంస్కృతిని చాటేలా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి మంత్రులు, ప్రజాప్రతినిధులు పూజలు చేసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మల నిర్వహణలో డీఆర్‌డీఓ మొదటి బహుమతిని, గోపాల్‌పేట మహిళా సమాఖ్య రెండో బహుమతిని, ఘనపూర్ సమాఖ్య మూడో బహుమతిని గెలుచుకున్నాయి.

?ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడా అధికారి సుధీర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నాలుగో ఫేస్ లో శివ దల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారికి పూజలు...

**- 2000 మందికి అన్నదానం కార్యక్రమం...**

**- ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా..**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని శివ దళ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మవారి కి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి అలాగే రెండువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా పాల్గొన్నారు అరోరా మాట్లాడుతూ కమిటీ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధల తో అమ్మవారు విగ్రహాన్ని పెట్టి పూజలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు వారికి అమ్మవారి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని తెలియజేశారు, వారితో పాటు రాజేష్ రాయ్, పాతూరి గోపి, కమిటీ సభ్యులు వినయ్, ఏవీకే, విశ్వ, సిద్దు, రహీం, రంజిత్, హరి, సాయి కిరణ్, తులసి రామ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు..

# మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న నాగుర్ల వెంకటేశ్వర్లు..

రేగొండ విజన్ ఆంధ్ర (అక్టోబర్ 17)గోరికొత్తపల్లిశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోరికొత్తపల్లి నవదుర్గ మాత ఆలయంలో ఏడవ రోజు శనివారం మహాలక్ష్మి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఫర్టిలైజర్, సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు శ్రీశ్రీశ్రీ నిత్యానందగిరి స్వామి, మాతా మైత్రేయి, సద్గురు శ్రీశ్రీశ్రీ మహాదేవి మాతాజీ ఆశీర్వాదాలతో ఆలయ కమిటీ, భక్త కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.

ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ

గోరికొత్తపల్లి నవదుర్గ మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు, ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం



అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సూదనబోయిన ఓంప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘుసాల తిరుపతి, కార్యదర్శి వంచనగిరి వీరేశం, నాయకులు మటికె సంతోష్,భక్త కమిటీ అధ్యక్షులు కరెట్లపెల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు తుమ్మనపెల్లి ఓమాజీ, మానూరి రాజేందర్, వన్నాల శివాజీ, అప్పని సంపత్, బాషిపెల్లి అశోక్, వంచనగిరి లింగారావు, ప్రచార కార్యదర్శి నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు వామపక్షాలు పోరాడాలి

**- మద్ది కాయల ఓంకార్ వర్ధంతి సభలో ఎంసీపీఐ(యు) నేతలు**

బెల్లంపల్లి అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర : ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు వామపక్ష శక్తులు ఐక్యంగా పోరాడాలని ఎంసీపీఐ(యు) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపునిచ్చారు. పార్టీ వ్యవస్థాపకుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్ది కాయల ఓంకార్ 18వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం బెల్లంపల్లిలోని ఆయన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం 'ప్రజాస్వామ్య హక్కులు--నియంతృత్వ ధోరణులు--వామపక్షాల కర్తవ్యం' అనే అంశంపై నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

దేశంలో పేదరికం, నిరుద్యోగం, కులమత వివక్ష కొనసాగుతున్నాయని, పాలకుల విధానాలతో శ్రామిక, అణగారిన వర్గాల హక్కులకు విఘాతం కలుగుతోందని రాజేంద్రప్రసాద్ విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సహా వివిధ పాలక పార్టీల విధానాలను ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచనా విధానాలే సామాజిక, ఆర్థిక సమానత్వ సాధనకు మార్గమని పేర్కొన్నారు. శ్రామిక, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు ఎంసీపీఐ(యు) నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మండల కార్యదర్శి సతీష్, మహిళా నాయకులు కాంపల్లి రాధ, దుర్గం లక్ష్మి, కామెర పద్మ, యువజన, విద్యార్థి నాయకులు నరేష్, శేఖర్, సాయి, రామ్, మహేష్, ఆకాష్, అరుణ్‌తో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిండి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు! మా బిడ్డలకు ఫ్లోరైడ్ వద్దు

**- డిండి నీళ్లు కావాలి!**

నల్గొండ (విజన్ ఆంధ్ర ప్రత్యేకత కథనం): మునుగోడు...ఒకప్పుడు పచ్చని పొలాలతో,పాడి పంటలతో కళకళలాడిన నేల. కానీ నేడు...ఎటు చూసినా ఎండిన బావులు,బీటలు వారిన చెరువులు,ఫ్లోరైడ్ తో వంకరలు పోయిన కాళ్ళు, విరిగిపోయిన నడుములు. మునుగోడు నేడు తెలంగాణ పటంలో ఫ్లోరైడ్ కు,కరువుకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది.ఈ ఎడారికి పచ్చని పరిష్కారం ఒక్కటే... అదే,

డిండి ఎత్తిపోతల పథకం.

అందుకే నేడు మునుగోడు గడ్డ మీద నుండి ఒకే నినాదం మారుమోగుతోంది-డిండి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు!

ఇప్పుడు

ఉద్యమించకుంటే మన డిండి ఎత్తిపోతల పథకం శాశ్వతంగా ఆటకెక్కినట్లే అనే ఆవేదన ప్రతి రైతు కళ్ళలో కనిపిస్తోంది.

అసలు డిండి అంటే

ఏమిటి? మునుగోడుకు ఎందుకు అంత ముఖ్యం?

డిండి ఎత్తిపోతల పథకం అనేది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు,మునుగోడు ప్రజల జీవన్మరణ సమస్య. నాగార్జునసాగర్ ఎగువన ఉన్న డిండి రిజర్వాయర్ నుండి నీటిని ఎత్తిపోసి, నల్గొండ జిల్లాలోని అత్యంత కరువు ప్రాంతాలైన మునుగోడు,చండూర్, మర్రిగూడ,నాంపల్లి మండలాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ఈ పథకం లక్ష్యం.దశాబ్దాలుగా ఈ ప్రాజెక్ట్ కలగానే మిగిలిపోయింది.ప్రతి ఎన్నికల్లో నాయకులు డిండి పేరుతో ఓట్లు దండుకున్నారు, కానీ ప్రాజెక్ట్ మాత్రం అడుగు ముందుకు పడలేదు. ఫలితం...మునుగోడు నేడు పూర్తిగా ఎడారిగా మారిపోయింది.భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఉన్న కొద్దిపాటి నీటిలోనూ ఫ్లోరైడ్ శాతం ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది.

ఫ్లోరైడ్...మునుగోడు పిల్లలను తినేస్తున్న మహమ్మారి

మునుగోడులో పుట్టే ప్రతి బిడ్డ ఫ్లోరైడ్ తోనే పుడుతున్నాడు అంటే అతిశయోక్తి కాదు.ఈ నీటిని తాగి ఎంతోమంది చిన్నారుల కాళ్ళు వంకర్లు పోతున్నాయి.వారి దంతాలు పసి వయసులోనే పుచ్చిపోతున్నాయి.వారి ఎముకలు డొల్లగా మారిపోతున్నాయి. తల్లిదండ్రులు తమ కళ్ళ ముందే తమ బిడ్డలు అంగవైకల్యంతో బాధపడుతుంటే చూస్తూ ఉండలేకపోతున్నారు. ఫ్లోరైడ్ పోవాలంటే డిండి నీళ్లు రావాల్సిందే. ఇది తక్షణ అవసరం.డిండి నీళ్లు వస్తేనే మునుగోడు చెరువులు నిండుతాయి,భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ శాతం తగ్గుతుంది.మా బిడ్డలకు స్వచ్ఛమైన తాగునీరు దొరుకుతుంది.

ఎదుల రిజర్వాయర్ నుంచే డిండికి నీరు-శాశ్వత పరిష్కారం ఇదే!

మరి ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? నిపుణులు, ఉద్యమకారులు చెబుతున్న ఏకైక శాశ్వత పరిష్కారం - ఎదుల రిజర్వాయర్ నుంచే డిండికి నీరు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన ఎదుల రిజర్వాయర్ లోకి కృష్ణా నది నీటిని తీసుకువచ్చి,అక్కడి నుండి డిండి రిజర్వాయర్ కు నీటిని తరలిస్తే,రెండు ప్రాజెక్టులు సత్వరమే పూర్తవుతాయి. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా పాలమూరు జిల్లా సస్యశ్యామలం అవుతుంది, డిండి ద్వారా మునుగోడు ఎడారి పచ్చగా మారుతుంది.

ఇక్కడ ఎవరికీ నష్టం లేదు. పాలమూరుకు రావాల్సిన నీటిలో నుండి కొంత నీటిని మునుగోడుకు ఇవ్వడం వల్ల పాలమూరుకు వచ్చే నష్టం ఏమీ లేదు.కృష్ణా నీళ్లు ఇద్దరికీ సరిపోతాయి.

జిల్లాల మధ్య చిచ్చు వద్దు -ఇద్దరికీ కృష్ణా నీళ్లు ముద్దు

కొంతమంది స్వార్థపరులు ఈ రెండు ప్రాజెక్టుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు. పాలమూరు వర్సెస్ మునుగోడు అని విభజన తెచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు.కానీ మునుగోడు ప్రజలు చాలా స్పష్టంగా చెబుతున్నారు. జిల్లాల మధ్య చిచ్చు వద్దు -ఇద్దరికీ కృష్ణా నీళ్లు ముద్దు.

పైనున్న మా పాలమూరు అన్నలు కిందున్న మునుగోడు తమ్ముళ్ల కష్టాలను అర్థం చేసుకోవాలి.మేము మీ నీటిని దోచుకోవాలని అనుకోవడం లేదు,మాకు రావాల్సిన వాటాను మాత్రమే అడుగుతున్నాం.కలిసి కొట్లాడితేనే రెండు ప్రాజెక్టులు త్వరగా పూర్తవుతాయి. విడివిడిగా కొట్లాడితే రెండూ ఆగిపోతాయి.

కలిసి కొట్లాడుదాం...రెండు ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేసుకుందాం

అందుకే నేడు మునుగోడు నుండి ఒక చారిత్రక పిలుపు వస్తోంది.రాజకీయాలకు అతీతంగా,పార్టీలకు అతీతంగా,జిల్లాలకు అతీతంగా అందరం కలిసి డిండి కోసం కొట్లాడుదాం. ఎదుల నుండి డిండికి నీరు తెచ్చుకుందాం.ఇది కేవలం నీటి కోసం పోరాటం కాదు,మునుగోడు భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం,మునుగోడు రైతుల బతుకుల కోసం,మునుగోడు ఆడబిడ్డల కన్నీళ్లు తుడవడం కోసం చేస్తున్న పోరాటం.

ఇప్పుడు కాకపోతే ఇంకెప్పటికీ కాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎదుల నుండి డిండికి నీటి తరలింపుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి.లేదంటే మునుగోడు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించక తప్పదు.డిండి నీళు తెచ్చుకునే వరకు ఈ పోరాటం ఆగదు.

## బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం..

### - సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య

కుకునూరుపల్లి, అక్టోబర్ 17,విజన్ ఆంధ్ర : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు కుకునూరుపల్లి మండల కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య తెలిపారు. ఆదివారం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల్లో గ్రామంలోని మహిళలు, యువతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని ఆమె కోరారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సర్పంచ్ ఆకాంక్షించారు. పండుగకు హాజరయ్యే మహిళలు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మన సంస్కృతిని కాపాడాలని ఆమె పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ గ్రామంలో సంతోషం, సౌభాగ్యం, ఐకమత్యాన్ని పెంపొందించాలని సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో బతుకమ్మ పండుగను జరుపుకునేందుకు వీలుగా ముస్తాబు చేశామన్నారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



చేగుంట అక్టోబర్ 18 డివిజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో దుర్గ దేవి నవరాత్రులలో భాగంగా దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు : ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విగ్రహదాత గోల్కొండ కిషన్ రావు దేశముఖ్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ జ్యోతి రామ్ రెడ్డి, వార సభ్యులు నర్సింలు వడ్ల రాజు, దుర్గయ్య అన్నదాన దాత నరసింహారెడ్డి, నర్సింలు, గడివి రాజు నీల స్వామి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## డీసీసీ కార్యదర్శి శిరీష సత్తూరు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 18:రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శి శిరీష సత్తూరు జన్మదిన వేడుకలు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్‌లను శిరీష సత్తూరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

జన్మదినాన్ని పురస్కరించుకుని తులసి వనంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శిరీష సత్తూరు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్



కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ అన్నారు. శనివారం ఆయన ఎన్టిఈపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సందీప్ తో కలిసి కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ పేషంటులుగా వైద్య సేవలు పొందుతున్న రోగులను పరిశీలించారు. వైద్య సేవలు అందుతున్న తీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఫార్మసీలో మందుల నిల్వలను పరిశీలించారు. ఓపి వైద్య సేవల రిజిస్టర్ లను, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. రోగులకు అవసరమగు మందులను సకాలంలో నిల్వ చేసుకొని రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆయన వెంట కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మంతెన మౌనిక, డాక్టర్ హారిక ఉన్నారు.

## శేరి వెంకటాపూర్ లో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు.. కనువిందు చేసిన ధనలక్ష్మి అలంకరణ!

### -భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

### -వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ విశేష పూజలు

కోయిలకొండ, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): మండలం లోని శేరి వెంకటాపూర్ గ్రామంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు మహా లక్ష్మీదేవి రూపంలో కొలువుదీరగా, ఈ దివ్య అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిరులొలికించే రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారిని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

-భక్తిశ్రద్ధలతో విశేష పూజలు

ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, వేదఘోష మధ్య ఆలయ ప్రాంగణం మార్మోగింది. పుణ్య దంపతులు ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

అనంతరం అమ్మవారికి ఘనంగా హారతులు సమర్పించి, భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహా లక్ష్మి అలంకార విశేషాలను తిలకించేందుకు, అమ్మవారి దివ్యరూపాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు తీవ్ర ఆసక్తి చూపడంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో సందడిగా మారింది.

ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## నిరంతరం విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

### బీఆర్ ఎస్ అధ్యక్ష కార్యదర్శులు రాజారాం రెడ్డి, జనార్ధన్

జన్నారం, అక్టోబర్ 17 (విజ న్ ఆంధ్ర) : వ్యవసా యానికి నిరంతరం విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని బీఆర్ ఎస్ పార్టీ జన్నారం మండల అధ్యక్ష కార్యదర్శులు గుర్రం రాజారాం రెడ్డి, సులువ జనార్ధన్ లు అన్నారు. శని వారంరోజున మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమా వేశం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం మెత్తారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యద ర్శులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ కోతలు పెరిగాయని, రైతులకు నిరంతర విద్యుత్ అందించ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండి పడ్డారు. విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని సరైన సమయంలో నీ రు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్ప డు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావం , ప్రకృతి వైపత్యం కాదని ఇది పూర్తి గా కాంగ్రెస్ ప్ర భుత్వ వైఫల్య మేనని అన్నారు. విద్యుత్ సమస్య లకు ప్రకృతి పరిస్థితులను సాకుగా చూపకుండా విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభు త్వం విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి వ్యవసా యానికి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చ ర్యలు తీసుకుందని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రం లో విద్యుత్ సరఫరాపై ప్రజల్లో ఆందోళన నెలకొన దానికి కారణాలేమిటో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం గా వివరిస్తూ విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడు దల చేయాలని అంతేకాకుండా విద్యుత్ పనితీరు పై సమీక్ష నిర్వహించి, విద్యుత్ సమస్యలకు శాశ్వ త పరిష్కారం చూపాలని ఇబ్బందులు కలిగిస్తున్న విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలని డి మాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నా యకులు, చేటుపల్లి సత్యం, చీటిమల్ల భరత్ కు మార్, మునువర్ అలీ,జాడి గంగాధర్, బోర్ల కుంట్ల ప్రభుదాస్, ఫాజల్ ఖాన్, నర్సగౌడ్, రాములు నా యక్, ప్రేమ్ సింగ్, భరత్, బందెల ప్రేమ్ సాగర్, ల క్ష్మినారాయణ, జంగం రవి, అ ల్లం నరేష్, దుమల్ల ఎల్లయ్య, ఐలవేణి రవి, ఇప్ప రాకేష్, సాయి నా యక్ , మల్లేష్, ఇప్ప మహేష్, తదితరులు పాల్గొ న్నారు.





## ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములును మర్యాదపూర్వకంగా కలిసిన మణికంఠ సాయినగర్ అసోసియేషన్ సభ్యులు

**- నూతన అధ్యక్షుడు నాలుమారు పెంచల్ రెడ్డి ఆధ్వర్యంలో భేటీ**

బోడుప్పల్,అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీ మణికంఠ సాయినగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు నాలుమారు పెంచల్ రెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు బోడుప్పల్ సర్కిల్ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎల్ల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ ఉపాధ్యక్షుడు కె. వెంకట్ రాంరెడ్డి, సీతారాం, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఈ నెల 22 నుంచి కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమం

భిక్కనూర్, అక్టోబర్ 17 ( విజన్ ఆంధ్ర) : భిక్కనూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమం (ఎల్‌సీడీసీ) నిర్వహించనున్నట్లు భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్,యేమిమా తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ 20,ఇళ్లను సందర్శించి, చర్మంపై అనుమానాస్పద మచ్చలు ఉన్నవారిని గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గుర్తించిన వారిని తదుపరి పరీక్షలు అవసరమైన వైద్య సేవల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, ఈ కార్యక్రమంలో వెంకటరమణ, సతీష్, మండలంలోని ఆశా కార్యకర్తలతో పాటు పీహెచ్ఎన్,జానకి, సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంతో పాటు భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని ముగిసింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

మహబూబ్నగర్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూత్పూర్‌ను శనివారం రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు గారు ఆకస్మికముగా తనిఖీ చేయడం జరిగినది. డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ, ల్యాబ్,వార్డ్ లను పరిశీలించి, రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. పీహెచ్సీ లోపల మరియు బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ రబ్,డాక్టర్ శివకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

**జీతాలు తగ్గించడం సరైన పద్ధతి కాదు --- జీవో నంబర్ 1181 రద్దు చేయాలి**

నారాయణఖేడ్ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర ): మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇప్పటికే అందుతున్న జీతాలను తగ్గించడం సరైన పద్ధతి కాదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలకు సంబంధించిన జీవో నంబర్ 1181ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులు పట్టణాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, అలాంటి కార్మికుల జీతాలను తగ్గించడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని చిరంజీవి పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి వేతనాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచి, జీవో నంబర్ 1181ను రద్దు చేయకపోతే కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చిరంజీవి హెచ్చరించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు లక్ష్మణ్, సోయల్, రాములు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్నమల్లయ్యకు ఘన నివాళి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 17 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత దేశిని చిన్న మల్లయ్య 94వ జయంతి సందర్భంగా హుస్నాబాద్ లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశిని చిన్న మల్లయ్య చిగురుమామిడి మండలం బొమ్మనపల్లె సర్పంచిగా 21 ఏళ్లు, ఇందుర్తి ఎమ్మెల్యేగా నాలుగుసార్లు పనిచేసి ప్రజాసేవకు కృషి చేశారని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు, వరద కాలువ కోసం ఆయన పోరాడారని గుర్తుచేశారు. ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దేశిని చిన్న మల్లయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, వచ్చే ఏడాది 95వ జయంతి నాటికి విగ్రహ ఏర్పాటుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు, బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సీపీఐ నాయకుడు కొయ్యడ కొమరయ్య, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, జేఏసీ నాయకులు గంపల శ్రీనివాస్, మార్క అనిల్ గౌడ్, నాయకులు అక్బర్ పాషా, పరుశురాములు, గడిపె కొమురయ్య, బుర్ర వెంకన్న గౌడ్, వెలుపుల రాజు, మొగిలిపాక శీను, గట్టు రాములు, పూదరి శ్రీనివాస్, ప్రతాపగిరి శ్రీనివాస్, పాలెపు కనకయ్య, పోలోజు సదానందం, సుంకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జుక్కల్‌లో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

నారాయణఖేడ్ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర ): నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

జుక్కల్ గ్రామ శివారులో ఆధునిక క్రీడా సదుపాయాలతో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణం కోసం గతంలో రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రతిపాదనల మేరకు 2026--27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడతగా రూ.5 కోట్ల నిధులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. మంజూరైన నిధులతో స్టేడియం నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్లు వివరించారు. పనులు ప్రారంభమైన అనంతరం మరో రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం తెలిపినట్లు వెల్లడించారు.



యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలు

జుక్కల్ గ్రామ శివారులో స్టేడియం నిర్మాణం పూర్తయితే నారాయణఖేడ్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమ ప్రతిభను వెలికితీసి, వివిధ స్థాయిల్లో రాణించేందుకు ఈ స్టేడియం ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు. క్రీడల అభివృద్ధికి ఈ నిధుల మంజూరు కీలక ముందడుగుగా నిలవనుంది.

# తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ పండుగ:



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రకృతి ఆరాధన, సామాజిక ఐక్యత ను ప్రేరేపించే బతుకమ్మ సంబరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఎంతో ఘనంగా నిర్వహించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ శాఖ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, జిల్లా పౌర సర్ఫరాల శాఖ, భూగర్భ జల శాఖ, కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వారు బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగినది. ఈ సంబరాలలో డిఆర్ఓ మాలతి, లాఫెసర్ చంద్రావతి, డిఎం అండ్ హెచ్ వో ఆనంద్, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీలు

## – విజేతలుగా ఆలేఖ్య, సరస్వతిలు



జన్నారం, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : బీసీ సం ఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన రాష్ట్ర స్థాయి పా టల పోటీలలో పెరం ఆలేఖ్య, పోచాల సరస్వతి లకు బహుమతులు దక్కాయని బీసీ కులాల ఉ ద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కోదూరి చంద్రయ్య తెలిపారు. శనివా రం రోజున జన్నారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సంస్కృ తికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పుర స్కరించు కుని బీసీ సంఘం ఆధ్వర్యంలో వాట్సా ప్ గ్రూప్ లో నిర్వ హించిన రాష్ట్ర స్థాయి బతు కమ్మ పాటల పోటీలలో ప్ర ముఖ కళాకారిణులు పెరం ఆలేఖ్య, పోచాల సరస్వతిలు అద్భుత ప్ర తిభ కనబరి చి బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. బతుకమ్మను కేవలం పూల పండు గలా కాకుండా, బీసీల ఆత్మ గౌరవ పండుగగా మార్చిన ఘనత ఈ కళాకారిణులదే అని ఆయన పేర్కొ న్నారు. ఈ సందర్భంగా పెరం ఆలేఖ్య, పోచాల సరస్వతిలకు అభినందనలు తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**నాతరి స్వామి**



బెల్లంపల్లి, అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయం వద్ద భక్తిభావం వెల్లివిరిసింది. దుర్గామాత మాల విరమణకు బయలుదేరిన భవానీ స్వాములకు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి కొబ్బరికాయ కొట్టి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి, భవానీ స్వాముల ఆధ్యాత్మిక ప్రయాణం సాఫీగా సాగాలని ఆకాంక్షించారు. దుర్గామాత కరుణాకటాక్షాలు భవానీ భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి దీవెనలతో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని, కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ప్రార్థించారు. భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే భవానీ దీక్షలు భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనను, నియమ నిష్ఠలను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# జిల్లాలో రోడ్డు భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలు తగ్గించాలి

**జిల్లాలో రోడ్డు భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలు తగ్గించాలి: జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) : సమన్వయంతో కూడిన చర్యలు నిరంతర పర్యవేక్షణ ద్వారా రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను తగ్గించడం పట్ల జిల్లా పరిపాలన తన కట్టుబాట్లను పునరుద్ధరించింది. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, శనివారం మేడ్చల్లోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం లో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధ్యక్షతన నిర్వహించారు.

జిల్లాలో రోడ్డు భద్రతా చర్యల అమలును సమీక్షించడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్య కార్యదర్శి అయిన మేడ్చల్–-మల్కాజిగిరి జిల్లా రోడ్లు అండ్ భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు పి. జలందర్ సమావేశ కార్యసూచిని ప్రవేశపెట్టి, గత సమావేశ నిర్ణయాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ప్రమాద ప్రబల ప్రాంతాలు, రోడ్డు సూచికల ఏర్పాటు, వేగ నియంత్రణ చర్యలు, పాదచారుల భద్రత, రోడ్డు మార్కింగ్లు, వీధి దీపాలు మరియు వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అధ్యక్షులు గుర్తించిన రోడ్డు భద్రతా సమస్యలపై సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని, భద్రతా చర్యల సమర్థవంతమైన అమలుకు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరియు ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలలో కఠిన అమలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ సమావేశానికి పోలీసు శాఖ, రవాణా శాఖ, రోడ్లు అండ్ భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ పరిపాలన, జాతీయ రహదారుల అధికారులు ఇతర సంబంధిత శాఖల అధికారులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ గౌరవేతర సభ్యులు జైపాల్ రెడ్డి ఇతర కమిటీ సభ్యులతో కలిసి సమావేశానికి హాజరయ్యారు.

# సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం

**ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి వడ్డేపల్లి రాజేశ్వర రావు**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) :

కైతలాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి స్థానికులకు ఉపశమనం కల్పించారు. మూసాపేట్ పరిసర ప్రాంతంలో ఓ ప్రైవేట్ సంస్థ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం చేపట్టే సమయంలో రోడ్డు నిర్మాణానికి కొంత స్థలాన్ని కేటాయించింది. అయితే, నిర్మాణాలు పూర్తయిన తర్వాత రోడ్డు వేస్తామని గతంలో హామీ ఇచ్చినప్పటికీ, ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో రోడ్డు నిర్మాణం కూడా నిలిచిపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మూసాపేట్ ప్రధాన రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు, కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు.

ఈ సమస్యపై స్థానికులు మున్సిపల్ అధికారులను సంప్రదించగా,



నిధుల కొరత కారణంగా రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోతున్నట్లు తెలిపారని వారు పేర్కొన్నారు. దీంతో సమస్యను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే ఆంజనేయ నగర్, ప్రగతి నగర్, శ్రీహరి కాలనీ, పవర్ నగర్, శక్తి నగర్ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని వివరించారు. దీనిపై స్పందించిన రాజేశ్వరరావు శనివారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తక్షణ ఉపశమనం కల్పించేందుకు తన సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజల రాకపోకలకు కొంతమేర సౌలభ్యం కలగనుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని రాజేశ్వరరావు తన చొరవతో చాటిచెప్పారు. తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కైతలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఐలయ్య, కొడిచర్ల వినోద్, పండుగ రేణుక, ఈ. సాయి, శ్రీనివాస్ చారి, చక్రి, స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కాచాపూర్, గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులపై యువకులు ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేత..

భిక్కనూర్ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర ) : భిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను మూసివేయాలని కోరుతూ కాచాపూర్ గ్రామానికి చెందిన యువకులు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా యువతపై మద్యం ప్రభావం పడుతుందని, గ్రామ వాతావరణంపై కూడా ప్రతికూల ప్రభావం చూపేఅవకాశం ఉందని యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అనాధికారంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు, నిబంధనకు విరుద్ధంగా నడుస్తున్న బెల్టు షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామంలో బెల్టు షాపుల విక్రయాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాచాపూర్ గ్రామానికి చెందిన యువకులు కామినేని సంతోష్ రెడ్డి, మెట్టు సందీప్, ముత్యాల నవీన్ చారి, పూస శంకర్, మద్రి మైపాల్,ఈ విషయం పైన ఎక్సైజ్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు కోరారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎర్రబెల్లి



రాయపర్తి అక్టోబర్, 17 ( విజన్ ఆంధ్ర) : మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకొని వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో మండల ప్రజలంతా సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం తిర్మలాయపల్లి,గణేష్ కుంట తండా,శివరాంపురం,బురహన్ పల్లి గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలచే మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయా కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్:

### - ఖైతలాపూర్ దుర్గమ్మ తల్లి ఆలయం, చిత్తరామ టెంపుల్, బేగంపేటలో ప్రత్యేక పూజలు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ , బండి రమేష్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## మండలంలో ఈ నెల 22 నుంచి కుష్ఠు వ్యాధి గుర్తింపు కార్యక్రమం

భిక్కనూర్, అక్టోబర్ 17 ( విజన్ ఆంధ్ర) : భిక్కనూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు కుష్ఠు వ్యాధి గుర్తింపు కార్యక్రమం (ఎల్‌సీడీసీ) నిర్వహించనున్నట్లు భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్,యేమిమా తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ 20,ఇళ్లను సందర్శించి, చర్మంపై అనుమానాస్పద మచ్చలు ఉన్నవారిని గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గుర్తించిన వారిని తదుపరి పరీక్షలు అవసరమైన వైద్య సేవల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని సూచించారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశా కార్యకర్తలతో పాటు పీహెచ్ఎన్,జానకి, సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంతో పాటు భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని ముగిసింది.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ సంబరాలు

### సదుల నగర్ గ్రామంలో ఆడపడుచులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర హత్నూర : తెలంగాణ సాంప్రదాయ ప్రతీకంగా నిలిచే బతుకమ్మ వేడుకలను హత్నూర మండల సాధుల నగర్ గ్రామంలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సాధువుల నగర్ గ్రామస్తులు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాల ను కాపాడుకోవడంతోపాటు బతుకమ్మ పాటలను భావితరాలకు అందించాలని వారు పిలిపించారు మహిళలు సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో గ్రామంలో సందడి చేశారు గ్రామస్తులు మహిళలు అంతా కలిసికట్టుగా పాల్గొని పండుగ వాతావరణాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పాల్గొన్నారు

## సర్పంచ్ లకు తెలియకుండా రెండో విడత ఇందిరమ్మ జాబితాలో పేర్లు ఎలా చేరుస్తారు

### - అక్కన్నపేట మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు నేలపై నిరసన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 17 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో బిఆర్ఎస్ సర్పంచ్ లు పలు సమస్యలపై మాట్లాడుతూ అక్కన్నపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల రెండో జాబితా లబ్ధిదారుల ఎంపికపై జాబితాపై తమకు సమాచారం ఇవ్వకుండానే జాబితాలో పేర్లు ఎలా చేర్చుతారని అభ్యంతరం వ్యక్తం చేశారు.నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.లబ్ధిదారుల జాబితా ఎంపికపై సర్పంచులకు సమాచారం ఇవ్వాలని అర్హులైన వారిని గుర్తించాలని కోరారు. అక్కన్నపేట మండలంలోని అన్ని తండాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని అధికారులను కోరారు. పలు సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయరాం, తహసిల్దార్ మధుసూదన్, మండల అధికారులు,సర్పంచులు మైసమ్మ వాగుతండా సర్పంచ్



భూక్య కృష్ణ నాయక్,అంతకపేట సర్పంచ్ కోయ్యడ సృజన్ కుమార్,గోవర్ధనగిరి సర్పంచ్ పెండెల రమబాల కొమురయ్య,కపూర్ నాయక్ తండా సర్పంచ్ మాలోతు మణెమ్మ కనకనాయక్,మళ్ళీచెర్వు తండా సర్పంచ్ మహేందర్ నాయక్, జనగాం సర్పంచ్ బొడ్డు ఈశ్వర్,కట్కూర్ సర్పంచ్ కొడముంజ బాలరాజు,కేశనాయక్ తండా సర్పంచ్ సులోచనదేవన్ నాయక్, రేగొండ సర్పంచ్ ఏడెల వానేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు

నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు: ఆరోగ్యమే నిజమైన వరం: బండి రమేష్ , సెల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) : బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్ సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" అనే నినాదంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య తో పాటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ,ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.




ఈ మెడికల్ క్యాంపు నిర్వహించిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనను బండి రమేష్ గారు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణలి తదితరులు పాల్గొన్నారు.